సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి

దుమ్ముగూడెం, ఏప్రిల్ 11: మండలంలోని గంగోలు కాళికాదేవి ఆలయం వద్ద వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో దుమ్ముగూడెం, చర్ల మండలాల ముఖ్యనాయకుల, కార్యకర్తలతో జరుగనున్న పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన లక్ష్మీనగరం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత పాల్గొంటారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. నాయకులు రేసు లక్ష్మి, కణితి రాముడు, జానీపాషా, దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరు సీతారామారావు, అల్లాడి వెంకట్, పొడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, ఆకుల అనిల్, నోముల రామిరెడ్డి, పిలకా నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోటి గోటి తలంబ్రాలు సమర్పణ


గోటి తలంబ్రాలు సమర్పిస్తున్న బెంగుళూరు భక్తులు

భద్రాచలం, ఏప్రిల్ 11: భద్రాచలం సీతారామచంద్రస్వామివారికి గురువారం బెంగుళూరుకు చెందిన భక్తులు కోటి గోటి తలంబ్రాలను సమర్పించారు. కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణం అప్పారావు ఆధ్వర్యంలో వీరు నాలుగేళ్లుగా సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలను సమర్పిస్తున్నారు. గురువారం భద్రాచలం విచ్చేసిన వారు ఆలయ అర్చకులు, అధికారులకు గోటి తలంబ్రాలను అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పర్ణశాల, ఏప్రిల్ 11: మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్, పర్ణశాల ఫీడర్లు పరిధిలోని పర్ణశాల ఇంటేక్‌వెల్, పర్ణశాల గ్రామానికి విద్యుత్ సరఫరా విషయంలో శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్‌శాఖ అధికారి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారరు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెద్దమ్మగుడిలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకుడు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 11: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీదేవీ వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు గురువారం ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి నిత్య పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించారు. లక్ష కుసుమార్చన, సువర్ణ పుష్పార్చనలతోపాటు వివిధ పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమాలను ఈవో సుదర్శన్ పర్యవేక్షించారు.

ఆన్‌లైన్‌లో వసతి గదులు

భద్రాచలం, ఏప్రిల్ 11: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దివ్యక్షేత్రంలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం మహోత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకునే సౌకర్యాన్ని గురువారం ప్రారంభించారు. గదులు బుక్ చేసుకునేందుకు https://book.bhadrachalam online.com/book-hotelలింక్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.

నలుగురు యువకులకు 14 రోజుల రిమాండ్

జూలూరుపాడు, ఏప్రిల్ 11: ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై దాడి చేసి బస్సులోని ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసిన నలుగురు యువకులకు కొత్తగూడెం న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై జీవన్‌రాజు గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా వద్ద అదే గ్రామానికి చెందిన భూక్యా వినోద్‌కుమార్,లకావత్ గణేశ్, లకావత్ శశికుమార్, గుగులోత్ విజయ్‌కుమార్ బుధవారం ప్రధాన రహదారిపై ద్విచక్రవాహనాలను అడ్డుగా నిలిపి ఆర్టీసీ బస్సును అడ్డగించారు. ద్విచక్ర వాహనాలను రోడ్డు పక్కన పెట్టుకోమని చెప్పిన బస్సు డ్రైవర్‌పై దాడి చేశారు. బస్సు హైపర్ బ్లేడ్లను ధ్వంసం చేసి ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో బస్సు డ్రైవర్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు యువకులపై కేసు నమోదు చేసి కొత్తగూడెం మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్లు చెప్పారు. దీంతో మెజిస్ట్రేర్ కేసు పూర్వపరాలు పరిశీలించి నలుగురు యువకులకు 14 రోజులు రిమాండ్ విధించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్ Classifieds
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యక్తి మృతి

టేకులపల్లి, ఏప్రిల్ 11: మద్యం మత్తులో పురుగుమందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై సైదా రవూప్ కథనం ప్రకారం.. సులానగర్‌చెందిన బచ్చలకూరి మల్లేశ్ (43) కూలీ పనులు చేస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. బుధవారం పనికి వెళ్లి సాయంత్రం మద్యం తాగి వచ్చిన మల్లేశ్‌ను కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో ఊరు చివరకు వెళ్లి పురుగుమందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భద్రాద్రి జిల్లాలోని దర్గాలు, మసీదుల్లో ప్రత్యేక నమాజులు

ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపిన ప్రముఖులు

దాతృత్వ, ధార్మిక చింతనలే రంజాన్ అంటూ బోధనలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

మణుగూరు : రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

పవిత్ర రంజాన్ పండుగను జిల్లాలోని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజులపాటు కొనసాగిన కఠోర ఉపవాస దీక్షలు ముగిసినందున తమ సంప్రదాయం ప్రకారం ముస్లింలు ఉదయాన్నే పవిత్ర సాన్నాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పెద్ద సంఖ్యలో ఈద్గాల వద్దకు చేరుకున్నారు. మసీదులు, ఈద్గాలు కిక్కిరిసిపోయాయి. రంజాన్ ప్రత్యేక నమాజులు ఆచరించారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు (మతబోధకులు) ఖురాన్ పఠనం చేసి దాని సారాంశాన్ని వివరించారు. రంజాన్ ఎందుకు జరుపుకుంటారో తెలియజేసి ప్రవక్త సందేశాన్ని బోధించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పారు. తరువాత ముస్లింలు అక్కడి నుంచి తమ ఇళ్లకు చేరుకున్నారు. తమ బంధుమిత్రులను ఇళ్లకు ఆహ్వానించి సేమ్యా పాయసాన్ని అందించారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

పినపాక : ఏడూళ్లబయ్యారం మసీదులో

అశ్వారావుపేట : వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

టేకులపల్లిలో ముస్లిం సోదరులు

కొత్తగూడెం అర్బన్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కూనంనేని

రామవరం : నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు

అశ్వారావుపేట రూరల్ : ఆసుపాక కాలనీలో..

చర్ల : ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

అశ్వారావుపేట టౌన్: రంజాన్ పండుగ విశిష్టతను వివరిస్తున్న మతపెద్ద


చుంచుపల్లి : శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ములకలపల్లిలో ప్రత్యేక ప్రార్థనలో ముస్లింలు

బూర్గంపహాడ్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దుమ్ముగూడెం : ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లిం మతపెద్ద

జూలూరుపాడు: ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

పాల్వంచ రూరల్ : మసీదులో మౌలానా ప్రవచనాలు

గుండాల : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సారపాకలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అశ్వాపురం : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గొప్ప సంఘ సంస్కర్త.. 'పూలే'

పాల్వంచ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ : పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతున్న సీఈ

బూర్గంపహాడ్ : మార్కెట్ యార్డులో.

సారపాక : నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

అశ్వారావుపేట టౌన్ : నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

పూలే జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు

చండ్రుగొండ: పూలేకు నివాలర్పిస్తున్న నాయకులు

కొత్తగూడెం టౌన్ : నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

మహాత్మా జ్యోతీరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని వక్తలు పేర్కొన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ, అణిచివేతకు గురవుతున్న బలహీన వర్గాలకు చదువు నేర్పించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్పమానవతావాది అని కీర్తించారు. జ్యోతీరావుపూలే జయంతి సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గురువారం వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పూలే విగ్రహాలు, ఆయా కార్యాలయాల్లోని పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలను తొలగించడం కోసం తన జీవితకాలం శ్రమించిన గొప్ప మానవతావాది మహాత్మా జ్యోతీరావు అని కొనియాడారు. ఇలాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. పాల్వంచ కేటీపీఎస్‌లో ఉన్నతాధికారులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాందాస్, మంజా, జార్జ్, రత్నారావు, రాధాకృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధుత పస్పి, కొత్తగూడెంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొయ్యడ వెంకన్న, బరిగెల భూపేశ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో లక్కినేని సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 11: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి వ్యవసాయబావిలోపడి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. గురువారం మండలంలోని మామిడిగుండాల గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ భిక్షపతి(40) తన చిన్న కుమారుడు సాత్విక్‌తో కలిసి దగ్గరలోని వ్యవసాయబావిలో ఈతనేర్చుకునేందుకు వెళ్లాడు. భుజాలకు నూనె డబ్బాలు కట్టుకుని ఈత కొట్టేందుకు ఇద్దరు నీటిలోకి దూకారు. భిక్షపతి భూజానికి వేసుకున్న నూనె డబ్బాలు జారిపోవడంతో అతను నీటిలోకి మునిగాడు. గమనించిన కుమారుడు కేకలు వేస్తూ ఒడ్డుకు చేరుకోవడంతో స్థానికులు గమనించారు. లోతు ఎక్కువగా ఉండడంతో మూడు మోటార్ ట్యాంకులతో నీటిని బయటికి తోడి మృతదేహన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బూర్గంపహాడ్‌లో నూతన బస్టాండ్ నిర్మించాలి

సారపాక, ఏప్రిల్ 11: మండల కేంద్రంలో గతంలో నిర్మించిన బస్టాండ్ శిథిలావస్థకు చేరుకున్నదని, ప్రభుత్వం వెంటనే నూతన బస్టాండ్ నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పున్నం చంద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లడం లేదని, ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న రోడ్డును బస్టాండ్‌గా ఉపయోగించాల్సి వస్తోందన్నారు. నూతన బస్టాండ్‌ను నిర్మించి ప్రయాణీకుల బాధలు తీర్చాలని కోరారు.

క్రైస్తవుల సమాధులు కూల్చివేత

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 11: పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో గల ఆర్‌సీఎం చర్చ్‌కు సంబంధించిన సమాధులను ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కూల్చివేశారు. విషయం తెలుసుకున్న క్రైస్తవులు ఎలాంటి సమాచారం లేకుండా సమాధులను కూల్చడం ఏమిటని నిలదీశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతవారణం చోటుచేసుకోవడంతో స్థానికులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సమాచారం చేరవేయడంతో ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించి కూల్చిన వ్యక్తిని మందలించారు. ఇరువురుతో మాట్లాడి శాంతింపజేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

14 నుంచి క్రికెట్ టోర్నీ

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆహ్వానిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు

దమ్మపేట, ఏప్రిల్ 11 : ఈ నెల 14వ తేదీ నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మండల పరిధిలో మొద్దులగూడెం క్రాస్ రోడ్డు శివారులో ప్రారంభించనున్నట్లు నిర్వాహక కమిటీ గురువారం తెలిపింది. పోటీలను ప్రారంభించడ్ఢూనికి రావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును నిర్వాహకులు ఆహ్వానించారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

అశ్వారావుపేట, ఏప్రిల్ 11 : దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. గురువారం పేరాయగూడెంలో ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నార్లపాటి ధశరదయ్య, కలపాల భద్రం, రవిబాబు పాల్గొన్నారు.